లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ

వికారాబాద్, జూలై 10: వికారాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం నియోజకవర్గానికి చెందిన 26 మంది కల్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు రాష్ట్ర శాసన సభాపతి, నియోజకవర్గ శాసనసభ్యుడు గడ్డం ప్రసాద్ కుమార్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజశేఖర్ రెడ్డి , కో ఆప్షన్ మెంబర్ ఎర్రవల్లి జాఫర్, మండల రెవెన్యూ అధికారి లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచులు వెంకట్‌రెడ్డి, మోహన్, నాయకులు శివయ్య, తుకారం, బందెల్లి, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో దొంగతనం

వివరాలు సేకరిస్తున్న పోలీసులు

పరిగి, జూలై 10 ః పరిగి మండలంలోని రాపోల్ గ్రామంలో గల రెండు అంగన్‌వాడీ కేంద్రాల్లో దొంగలు చోరీకి పాల్పడ్డారు. ఎప్పటివలె బుధవారం ఉదయం రాపోల్‌లోని అంగన్‌వాడీ కేంద్రం 1 తెరిచేందుకు అంగన్‌వాడీ కార్యకర్త వెళ్లగా తలుపులకు వేసి తాళం విరగొట్టి తలుపులు తెరిచి ఉన్నాయి. పక్కనే గల అంగన్‌వాడీ కేంద్రం 2 తలుపులు సైతం తాళం విరగ్గొట్టి తెరిచి ఉన్నాయి. అంగన్‌వాడీ కేంద్రం 1లో 22 కిలోల కందిపప్పు, 15 కిలోల నూనె ప్యాకెట్లు, 60 కోడిగుడ్లు, 5 కిలోల మురుకులు, ఒక వంటగ్యాస్ సిలిండర్, అంగన్‌వాడీ కేంద్రం 2లో 75 కిలోల బియ్యం, 600 కోడిగుడ్లు, 22 లీటర్ల పాల ప్యాకెట్లు, దొంగిలించారు. అంగన్‌వాడీ టీచర్ బాలమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సంతోష్ తెలిపారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

కొర్విచేడ్ గ్రామంలో నర్సరీని పరిశీలిస్తున్న డీఎల్‌పీవో

బషీరాబాద్, జూలై 10 : వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని తాండూరు డీఎల్‌పీవో శంకర్‌నాయక్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని కొర్విచేడ్, రెడ్డిఘణపూర్, నీళ్లపల్లి, పర్వత్‌పల్లి గ్రామాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల కార్యదర్శులతో ఆయన మాట్లాడుతూ వర్షకాలంలో వాతావరణంలో చోటుచేసుకునే మార్పుల ఫలితంగా సీజనల్ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందన్నారు. గ్రామ పరిసర ప్రాంతాలను, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఓవర్ హెడ్ ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ బ్లీచింగ్ పౌడర్‌తో క్లోరినేషన్ చేయాలన్నారు. మంచినీటి పైపులైన్‌లు లీకేజీలు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వర్షపు నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలకు సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం నర్సరీలను పరిశీలించి, లక్ష్యం మేరకు మొక్కలు నాటాలని తెలిపారు. డీఎల్‌పీవో వెంట ఎంపీవో రమేశ్ ఉన్నారు.

అందరి మన్ననలు పొందిన ప్రజాప్రతినిధి

ప్రభాకర్‌ను సన్మానిస్తున్న నాయకులు

బంట్వారం , జూలై10: అందరి మన్ననలు పొందిన నాయకుడు ఎంపీపీ ప్రభాకర్ అని జిల్లా కిసాన్‌సెల్ అధ్యక్షుడు రత్నారెడ్డి కొనియాడారు. బుధవారం మండల కేంద్రంలో ఇటీవలే పదవీ విరమణ పొందిన మండల ఎంపీపీ, ఎంపీటీసీల సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఐదేండ్ల పాటు ఎన్నో ఆటు పోట్లను ఎదుర్కొని ఎంపీపీగా కొనసాగి, అటు అధికారుల్లో, ఇటు నాయకులు, ప్రజా ప్రతినిధులలో మంచి మెప్పును పొందడం గర్వకారణమన్నారు. అనంతరం ఆయనను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, పీఏసీఎస్ చైర్మన్ రాంచంద్రారెడ్డి, వైస్ చైర్మన్ సుధాకర్‌గౌడ్, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, మాజీ సర్పంచ్‌లు సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి, మాజీ ఎంపీటీసీలు స్రవంతి, పద్మ, శ్రీకాంత్‌రెడ్డి, నేత మొగులయ్య పాల్గొన్నారు.

సమసమాజ నిర్మాతలు ఉపాధ్యాయులు

బదిలీ అయిన ఉపాధ్యాయులను సన్మానించిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు

పరిగి, జూలై 10: సమసమాజ నిర్మాతలు ఉపాధ్యాయులని పరిగి జడ్పీహెచ్ఎస్ నెం.2 ప్రధానోపాధ్యాయులు ఎన్.శంకర్ పేర్కొన్నారు. బుధవారం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఇటీవల బదిలీ అయిన ఉపాధ్యాయుల వీడ్కోలు సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైందని అన్నారు. బదిలీ అయిన ఉపాధ్యాయులు పాఠశాల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేశారని తెలిపారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎం అమర్‌నాథ్, టీయూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు పి.సత్యనారాయణరెడ్డి, ఉపాధ్యాయులు మధుసూదన్‌రెడ్డి, రమేశ్, రావణ్, రవీందర్, హరిశ్చంద్ర, శారదాదేవి, మంగిలాల్, నిర్మల, స్వప్న, అనిల్, నర్సింహరాజు, రాఘవేందర్‌రెడ్డి, శ్రీవేణి, అనిత, బాలమణి, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసేవకు విరమణ ఉండదు

- తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి
- స్థానిక ఎన్నికలకు సన్నద్ధం కావాలి
- తాండూరును ఆదర్శంగా తీర్చిదిద్దుతా

పెద్దేముల్, జూలై 10: పదవీవిరమణ పదవులకే కానీ...ప్రజాసేవకు కాదని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యుడు రమేశ్ మహరాజ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన తాజా మాజీ ప్రజాప్రతినిధుల సన్మాన కార్యక్రమంలో వారు పాల్గొని సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ పెద్దేముల్ మండలం కాంగ్రెస్ పార్టీకి కంచుకోట అని, గత 35 ఏండ్లుగా ధారాసింగ్ పార్టీకి వెన్నెముకగా ఉండి కార్యకర్తలను సమన్వయం చేస్తూ ప్రజలకు సేవలందించారన్నారు.త్వరలో రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికలకు కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు సన్నద్ధం కావా లన్నారు. త్వరలో ప్రభుత్వం రైతులకు రూ.2 లక్షల రుణమాఫీతోపాటు ఆరు గ్యారెంటీల్లో మిగిలిన మూడు గ్యారెంటీలను అమలుచేస్తుందన్నారు. కోట్‌పల్లి ప్రాజెక్టుకు రూ.110 కోట్లు మంజూరు చేయించి పదివేల ఎకరాలకు సాగు నీరుఅందించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. విద్యా, వైద్యానికి పెద్దపీట వేస్తున్నామన్నారు. అందులో భాగంగా జుంటుపల్లిలో మెడికల్ కాలేజీ, వెటర్నరీ కాలేజీలను త్వరలో తీసుకొస్తామన్నారు. తాండూరు, కొడంగల్ త్వరలో జంట నగరాలు కానున్నాయని, తాండూరు నియోజకవర్గాన్ని ఓ మోడల్ తీర్చిదిద్దుతామన్నారు. కాం గ్రెస్ పార్టీలో క్రమశిక్షణతో, వినయవిధేయతతో పనిచేసే నాయకులకు సముచితస్థానం ఉం టుందన్నారు. అనంతరం పలువురు మాజీ సర్పంచులు,ఎంపీటీసీ, జడ్పీటీసీలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు కె.గోపాల్,మాజీ జడ్పీటీసీ ధారాసింగ్, కోట్‌పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య,వైస్ చైర్మన్ నారాయణ రెడ్డి, నాయకులు పి.నారా యణ రెడ్డి, సంపత్‌కుమార్, మురళీగౌడ్, మహిపాల్ రెడ్డి, రవిశంకర్, కె.గోపాలకృష్ణ, రాము, ఎల్లారెడ్డి, ప్రవీణ్‌కుమార్‌గుప్తా, లొంక నర్సింహులు, ఉత్తం చంద్, రాకేశ్ మహరాజ్, రియా జ్, నసీర్, హుబ్లీ నరేశ్, బాల్‌రెడ్డి, మల్లేశం, శ్రీనివాస్, శంకర్,డీవై పెద్ద నర్సింహులు,చిన్న నర్సింహులు, జ్ఞానేశ్వర్, బండెప్ప, విద్యాసాగర్, శ్రీను, నర్సింహారెడ్డి, తారాబాయి, విమ లాబాయి,లొంక నీలు, సుమలత, బుజ్జమ్మ, బాలప్ప, ఆనందంచారి, సాబేర్, సోహేల్, కాశమ్మ, చంద్రమ్మ,శివరాం,బాబుసింగ్,నర్సింహులు,రియాజ్, సయ్యద్ సమద్ పాల్గొన్నారు.



మాజీ ఎంపీటీసీలను సన్మానిస్తున్న తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి

ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలి

- కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి
- లేబర్ కోడ్‌లను ఉపసంహరించుకోవాలి
- ఉద్యోగ భద్రత కల్పించాలి
- ఆశావర్కర్ల ఆందోళన

పరిగి: తహసీల్దార్ ఆనంద్‌రావుకు మెమోరాండం అందజేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

పరిగి, జూలై 10 : ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని అంగన్‌వాడీ కార్యకర్తల సంఘం జిల్లా అధ్యక్షురాలు కె.నర్స మ్మ, ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా కార్యదర్శి మంగమ్మలు డిమాండ్ చేశారు. సీఐటీయూ కేంద్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం పరిగిలోని తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేసి తహసీల్దార్ ఆనంద్‌రావుకు మెమోరాండం అంద జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సంస్కరణలు, ప్రైవేటీకరణ విధానాలను వేగవంతంగా అమలు చేసేందుకు ముందుకు పోతుందన్నారు. నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే ప్రభుత్వం ఉపసంహరించుకోవాలన్నారు. సమాన పనికి, సమాన వేతనం ఇవ్వాలని, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ సిబ్బందికి ఉద్యోగ భద్రత కల్పించాలని పేర్కొన్నారు. ఆశా వర్కర్లకు పరీక్షలు రద్దు చేసి పారితోషికాలు కాకుండా కనీస వేతనాలు ఇవ్వాలన్నారు. అంగన్‌వాడీలకు రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.2లక్షలు ఇవ్వాలని, ఆయాలకు లక్ష రూపాయలు ఇవ్వాలన్నారు. ప్రభుత్వరంగ సంస్థలలో కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ, అంగన్‌వాడీల సంఘం ప్రాజెక్టు అధ్యక్షురాలు మంజుల, స్వరూప, పుల్లమ్మ, పార్వతమ్మ, అంబాబాయి, ఆశా వర్కర్ల సంఘం నాయకురాళ్లు సుజాత, స్వరూప, అనసూయ, పద్మమ్మ, మంజుల పాల్గొన్నారు.

బొంరాస్‌పేట: అంగన్‌వాడీ టీచర్లకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి పీఎఫ్, ఈపీఎఫ్ సౌకర్యం కల్పించాలని సీఐటీయూ జిల్లా బుస్స చంద్రయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం దుద్యాల మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వ ర్యంలో కోరికల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ కార్యాల యంలో అందజేశారు. జీవో నంబరు 10ని వెంటనే రద్దు చేయాలని, రిటైర్‌మెంట్ బెనిఫిట్‌ను రూ.2 లక్షలు ఇవ్వాలని, అంగన్‌వాడీ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు. కార్యక్రమంలో అంగన్ వాడీ టీచర్లు నవనీత, వెంకటమ్మ, రెహనాబేగం, రత్నాబాయి, యాదమ్మ, రాజేశ్వరి, హెల్పర్లు పాల్గొన్నారు.

మర్పల్లి: ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని బుధవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ గణేశ్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. పేదప్రజలకు ఆరోగ్య సేవలందిస్తున్న ఆశావర్కర్ల సమస్యలు పరిష్కారం చేయకుండా కేంద్ర ప్రభు త్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని, కరోనా కాలంలో తమ ప్రాణాలను ఫణంగా పెట్టి ప్రజలకు సేవలిందించామని గుర్తు చేశారు. ఎన్‌హెచ్ఎం స్కీంకు బడ్జెట్ పెంచాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ఆశాలకు నష్టం కలిగించే ఎగ్జామ్స్‌ను కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలనే నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకూ డదన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ల లీడర్ విజయలక్ష్మి, సీఐటీయూ కార్యదర్శి నీలమ్మ, లావణ్య, పద్మ, స్వరూప, మంజుల, శోభారాణి, మమత తదితరులు పాల్గొన్నారు.

కులకచర్ల: ఆశావర్కర్ల సమస్యలను పరిష్కరించాలని డిమాండు చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం కులకచర్ల తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసిన అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఆశాకార్యకర్తలకు రూ. 26 వేల గౌరవ వేతనం అందించాలని, ప్రభుత్వమే నేరుగా ఆశాకార్యకర్తల ఖాతాల్లో జమచేసి ఉద్యోగభద్రత కల్పించాలని తెలిపారు. ఆశాకార్యకర్తలకు పేకమీషన్‌ను అమలు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేయడం ఆపాలని అన్నారు. ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని తెలిపారు.

బొంరాస్‌పేట: దుద్యాలలో..

కులకచర్లలో ... మర్పల్లిలో ...

నాటిన ప్రతి మొక్కనూ సంరక్షిద్దాం

దోమ, జూలై 10: నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించి పర్యావరణాన్ని పరిరక్షించే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీడీవో మహేశ్‌బాబు అన్నారు. దోమ మండల పరిధిలోని గొడుగోనిపల్లి, దోర్నాల్ పల్లి, గూడూరు గ్రామాల్లో హరితహారాన్ని పురస్కరించుకొని ఎవెన్యూ ప్లాంటేషన్‌లో భాగంగా ఆయన బుధవారం ఆయా పాఠశాలల ఉపాధ్యాయులతో కలిసి రోడ్లకు ఇరువైపులా మొక్కలు నాటారు.

దశలవారీగా ధరణి సమస్యల పరిష్కారం

పెద్దేముల్, జూలై 10 : మండలంలో ధరణిలో పెండింగ్‌లో ఉన్న వివిధ రకాల భూ సమస్యలను దశలవారీగా క్లియర్ చేస్తున్నామని మండల తహసీల్దార్ కె.కిషన్ తెలిపారు. బుధవారం మండల తహసీల్దార్ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ గ్రేవియెన్స్ ల్యాండ్ మ్యాటర్స్‌లో భాగంగా 54 ఫైళ్లకు 54 ఫైళ్లు, టీఎం-33లో మొత్తం 192 ఉండగా అందులో 70 ఫైళ్లు సంతకాలకు రెడీ చేసినట్లు తెలిపారు. అదేవిధంగా పీవోబీలో సుమారు 60 ఫైళ్లు పరిశీలన దశలో ఉన్నాయని, బ్యాగ్‌లాక్ సక్సెషన్‌లో భాగంగా మొత్తం 76 ఫైళ్లకు 15 క్లియర్ చేశామన్నారు. కోర్టు కేసు ఇంటిమేషన్‌లో భాగంగా మొత్తం 57 ఫైళ్లకుగాను 45 ఫైళ్లను తాండూరులోని ఆర్డీవో ఆఫీసుకు పంపించినట్లు తెలిపారు. అదే విధంగా ఖాతా మెర్జింగ్‌లో 4 ఫైల్స్‌కు నాలుగు, పీపీబీ కోర్టు కేసులలో మొత్తం నాలుగు ఫైళ్లకు నాలగు ఫైళ్లు క్లియర్ చేసినట్లు తహసీల్దార్ వివరించారు.

విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలని వినతి

దోమ,జూలై 10: మండల పరిధిలోని దాదాపూర్ టూ బడెంపల్లి మీదుగా, దిర్సంపల్లి నుంచి దోమ ప్రభుత్వ కళాశాలకు వెళ్లే విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలని బుధవారం బడెంపల్లి గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నరేశ్ పరిగి డిపో మేనేజర్‌కు వినతి పత్రం అంద జేశారు.

వైభవంగా బోనాల పండుగ..

బొంరాస్‌పేట, జూలై 10 : మండలంలోని ఏర్పుమళ్ల గ్రామంలో బుధవారం బోనాల పండుగను ప్రజలు ఘనంగా జరుపుకొన్నారు. మహిళలు సాయంత్రం బోనాలతో ఊరేగింపుగా పోచమ్మతల్లి దేవాలయానికి వెళ్లి ప్రదక్షిణలు చేసి నైవేద్యం సమర్పించారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని, పంటలు బాగా పండాలని, ప్రజలు ఆరోగ్యంగా ఉండేలా దీవించాలని ప్రజలు అమ్మవారిని ప్రార్థించారు. అదేవిధంగా ఊరడమ్మ విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలలో భాగంగా బుధవారం పలు కార్యక్రమాలను పురోహితులు జోషి సత్యనారాయణరావు, శ్రీనివాసాచారి ఆధ్వర్యంలో నిర్వహించారు. సాయంత్రం అమ్మవారి విగ్రహాన్ని గ్రామంలో ఊరేగించారు. గురువారం అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన అనంతరం బోనాల ఉత్సవం నిర్వహిస్తారు.

కొడంగల్, జూలై 10: కొడంగల్ నియోజకవర్గంలోని దౌల్తాబాద్ మండల కేంద్ర ప్రభుత్వ పాఠశాలలో అంకిత సేవా సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్యాగులు, మ్యాట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రవిగౌడ్, సంస్థ జిల్లా కోఆర్డినేటర్ ప్రకాష్‌కుమార్, ప్రధానోపాధ్యాయులు పరశురాం, సంస్థ ప్రతినిధులు పులిందర్, వెంకటయ్యతో పాటు పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ అరుణ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలపై విద్యార్థులకు అవగాహన

బొంరాస్‌పేట, జూలై 10 : ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికల విధానంపై బుధవారం బొంరాస్‌పేట ఉన్నత పాఠశాలలోని ఆరవ తరగతి ఇంగ్లీష్ మీడియం విద్యార్థులకు సాంఘీకశాస్త్రం ఉపాధ్యాయుడు బాకారం మల్లయ్య అవగాహన కల్పించారు. ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసే విధానం, పోలింగ్‌లో ఓట్లు వేయడం, ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన వంటి వా టిని విద్యార్థులతో ప్రత్యక్షంగా చేసి చూపిం చారు. ఈ ఎన్నికల్లో అవంతి అనే విద్యార్థిని తరగతి నాయికగా పోటీచేసి 30 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఆమెను హెచ్ఎం హరిలాల్, ఉపాధ్యాయుడు బాకారం మల్లయ్య అభినందించారు. ఈ ఎన్నికల వల్ల విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు అలవడుతాయని మల్లయ్య తెలిపారు.

అవంతికి స్వీటు తినిపిస్తున్న ఉపాధ్యాయుడు మల్లయ్య

ప్రభుత్వాస్పత్రి ఆకస్మిక తనిఖీ

తాండూరు, జూలై10: తాండూరు ప్రభుత్వాస్పత్రిని ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. జనరల్ వార్డు, బ్లడ్ బ్యాంక్, ఇతర వార్డులను సందర్శించి రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఆసుపత్రి వసతుల గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సూపరింటెండెంట్ డా.మూర్తితో రోగులకు అందిస్తున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తాండూరుతో పాటు కొడంగల్, కర్ణాటక నుంచి రోగులు అనునిత్యం వైద్యం కోసం ప్రభుత్వాస్పత్రికి వస్తుంటారన్నారు. రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాల్సిన కర్తవ్యం ప్రతి ఒక్కరిదన్నారు. డ్రైనేజీ సమస్యను వెంటనే తొలగించే విధంగా చర్యలు తీసుకో వాలని మున్సిపల్ కమిషనర్ విక్రమసింహకు సూచించారు. ప్రభుత్వాస్పత్రికి అంబులెన్స్ అవసరం ఉందని ఆసుపత్రి సిబ్బంది ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ మురళీగౌడ్ తాను అంబులెన్స్‌ను డొనేట్ చేస్తానని తెలిపారు

తెలంగాణ రాష్ట్ర రోడ్ల అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా నియమితులై బాధ్యతలు స్వీకరించిన మల్‌రెడ్డి రాంరెడ్డిని బుధవారం డీసీసీబీ చైర్మన్, టెస్కాబ్ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, న్యూ శ్రీచైతన్య సంస్థ చైర్మన్ తాటిచెట్టు అశోక్‌గౌడ్ కలిసి ఆయనను సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.
– తుర్కయాంజాల్, జూలై 10

ఉపాధ్యాయులకు ఘనంగా వీడ్కోలు...

ధారూరు, జూలై 10: ప్రభుత్వ ఉద్యోగికి బదిలీలు సర్వసాధారణమని ఉపాధ్యాయులు శ్రీని వాస్, నిఖిత పేర్కొన్నారు. బుధవారం ధారూరు మండల పరిధిలోని మోమిన్‌ఖుర్దు ప్రాథమిక పాఠశాలలో పనిచేసి బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయులు శ్రీనివాస్, నిఖితలకు గ్రామ ప్రజలు సన్మానం చేశారు. మండల పరిధిలోని కొండాపూర్‌కలాన్ ప్రాథమిక పాఠశాలలో పని చేసి బదిలీపై వెళుతున్న ఉపాధ్యాయురాలు స్వప్న కు గ్రామ ప్రజలు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మోమిన్‌ఖుర్దు ప్రాథమిక పాఠశాల హెచ్ఎం నర్సింహులు, ఉపాధ్యాయులు వీరప్ప, మాణిక్యం,శ్రీనివాస్ ,మల్లేశం, పాఠశాల కమిటీ చైర్మన్, పంచాయతీ కార్యదర్శి, తల్లిదండ్రులు విద్యార్థులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావత్ ప్రజానీకానికి తెలియచేయునది ఏమనగా నా యొక్క క్లయింట్ పెద్దసాయనోళ్ళ నరేష్ తండ్రి మల్లేశం ని. కంచర్ల గూడెం, భానూర్ గ్రామము, పటాన్‌చెరు మండలం, జిల్లా సంగారెడ్డి గారు మరియు అతని భార్య ఇద్దరు కలిసి శంకర్‌పల్లి వెళుచుండగా వారి యొక్క డాక్యుమెంట్ నం. 8552/2018 తేది: 31-08-2018 గల దస్తావేజు తప్పి పోయినది. పైన పేర్కొన్న దస్తావేజు ఎవరికైనా దొరికినచో క్రింద తెలుపబడిన అడ్రస్సులో అంద చేయగలరు. ఇట్టి దస్తావేజు పైన ఎవరయిన ఎలాంటి అగ్రిమెంట్‌లు కాని క్రయ విక్రయాలు జరిపినా చట్టపరమైన చర్యలు తీసుకొనబడును. ఈ సర్వే నం. 321/అ/ఆ, 323/ఆ ప్లాట్ నం. 10/పార్ట్ విస్తీర్ణం 120 గజాలు, సింగాపురం గ్రామం, శంకర్‌పల్లి మండలం, రంగారెడ్డి జిల్లాలో కలదు.

సం/- బి. దయాకర్ రెడ్డి, అడ్వకేట్
బిజెపి ఆఫీసు దగ్గర, మెయిన్ రోడ్డు
పటాన్‌చెరు-502319
సెల్: 9492305442, 9949656650